# మదుపరుల కోసం ఎన్ఎస్ఈ మొబైల్ యాప్

కరెంట్ అఫైర్స్

## ఢిల్లీలో బాణాసంచాపై సుప్రీంకోర్టు ఆగ్రహం



- దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడంపై ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢిల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని పేర్కొంది. ఇందుకు సంబంధించి సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.
- బాణాసంచా నిషేధంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దీంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, కళ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచీ 400 మార్క్‌ని దాటింది. దీంతో ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన నగరంగా మారింది.

**కాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ సర్కారు తీసుకున్న చర్యలు**

- ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు అక్టోబర్ 14 (సోమవారం) నుంచి జనవరి 1 వరకు బాణాసంచా కాల్చివేతపై నిషేధం విధించింది.
- బాణాసంచా నిల్వ ఉంచడం, అమ్మకాలు, కొనుగోళ్లపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నిషేధం 2025, జనవరి వరకు అమల్లో ఉంటుందని పేర్కొంది.
- ఢిల్లీ పొల్యూషన్ కంట్రోల్ కమిటీకి రోజువారీ చర్య నివేదికలను సమర్పించాల్సిన అవసరం ఉన్నందున.. నిషేధాన్ని అమలు చేసే బాధ్యత ఢిల్లీ పోలీసులపై పడింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోనున్నారు.

**ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు**

- పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును ఇచ్చింది.

గ్రాప్ (GRAP) పాలసీలో ఏముంది?

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో 'గ్రాప్ పాలసీ'ని అమలులోకి తీసుకువచ్చారు. చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. ఇందులో బాణాసంచాపై నిషేధం సైతం ఉంది.

## భారత్ బ్రాండ్ విక్రయాలు పునః ప్రారంభం




- అధిక ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించాలన్న ఉద్దేశంతో రెండో దశలో భాగంగా భారత్ బ్రాండ్‌పై తక్కువ ధరకే గోధుమ పిండి, బియ్యం విక్రయాలను కేంద్ర ప్రభుత్వం పునః ప్రారంభించింది.
- భారత జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య (నాఫెడ్ కేంద్రాలు, భారత సహకార వినియోగదారుల సమాఖ్య (ఎన్‌సీసీఎఫ్), కేంద్రీయ భండార్, ఈ-కామర్స్ సంస్థల ద్వారా వీటిని కొనుగోలు చేయవచ్చు.
- రెండో దశలో భాగంగా 3.69 లక్షల టన్నుల గోధుమలు, 2.91 లక్షల టన్నులు బియ్యాన్ని ఎఫ్‌సీఐ నుంచి సేకరించింది. అయితే, కేటాయించిన స్టాక్ పూర్తయ్యే వరకు విక్రయాలు కొనసాగుతాయి.
- 2023 అక్టోబర్ నుంచి 2024 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వం తొలి దశలో విక్రయాలు చేపట్టింది. మొత్తం 15.20 లక్షల టన్నుల గోధుమలు, 14.58 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించింది.

## వీసా ఫ్రీ ఎంట్రీ గడువు పొడిగింపు

- భారతీయ పర్యాటకుల కోసం ప్రవేశపెట్టిన వీసా ఫ్రీ ఎంట్రీ పాలసీ గడువు ఈ నెల 11తో ముగియనుంది. అయితే, థాయ్‌లాండ్ ఈ పాలసీని నిరవధికంగా పొడిగించింది.
- ఈ విధానం ప్రకారం భారతీయులు థాయ్‌లాండ్‌లో 60 రోజులపాటు వీసా లేకుండా పర్యటించవచ్చు.
- ఈ సమయాన్ని స్థానిక ఇమ్మిగ్రేషన్ కార్యాలయం ద్వారా మరో 30 రోజుల వరకు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది.
- వీసా ఫ్రీ ఎంట్రీ గడువును నిరవధికంగా పొడిగించినట్లు న్యూఢిల్లీలోని రాయల్ థాయ్ ఎంబసీ ధ్రువీకరించింది.
- ఇటీవల, శ్రీలంక కూడా భారతదేశం నుంచి వచ్చే సందర్శకుల కోసం వీసా రహిత ప్రవేశ తేదీని పొడిగించింది.
- ప్రపంచవ్యాప్తంగా 62 దేశాల్లో భారతీయ పాస్‌పోర్ట్ ఉన్నవారు వీసా లేకుండా వెళ్లవచ్చు.
- అయితే, భారతీయులు వీసా లేకుండా వెళ్లగలిగే టాప్-10 దేశాలు..
- భూటాన్, నేపాల్, మారిషస్, కెన్యా, మలేషియా, థాయ్‌లాండ్ డొమినికా, ఖతార్, శ్రీలంక, సీషెల్స్.

## ఆస్కార్‌కు భారతీయ షార్ట్ ఫిల్మ్

- ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్టీఐఐ) విద్యార్థి చిదానాద ఎస్ నాయక్ దర్శకత్వం వహించిన 'సన్‌ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ టు నో' సినిమా 2025 ఆస్కార్ పురస్కారాల లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్' విభాగానికి ఎంపికయ్యింది.
- అలాగే ఈ ఏడాది మొదట్లో జరిగిన కేన్స్ చిత్రోత్సవ విద్యార్థి విభాగంలో తొలి స్థానాన్ని దక్కించుకుంది.
- భారతీయ జానపద గాథలు, సంప్రదాయాలను ప్రతిబింబించిన ఈ కన్నడ సినిమా.. కేన్స్ పురస్కారాన్ని గెలుపొందడంతో ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.
- బెంగళూరు అంతర్జాతీయ లఘు చిత్రోత్సవం' లో బెస్ట్ ఇండియన్ కాంపిటీషన్ అవార్డు' దక్కించుకున్న 'సన్‌ఫ్లవర్స్...' సినిమా, అనేక ఇతర చిత్రోత్సవాల్లో గుర్తింపు పొందుతూ, ప్రపంచ అత్యుత్తమ లఘు చిత్రాలతో పోటీ పడుతుంది.

## బలి పాడ్యమి పండుగ

- దీపావళికి నాలుగు రోజుల తరువాత బలి పాడ్యమిని కర్ణాటక ప్రభుత్వం జరుపుకొంటుంది.
- అసుర రాజు బలి చక్రవర్తి, పాతాళ లోకం నుంచి భూలోకానికి తిరిగి వచ్చిన జ్ఞాపకార్థంగా హిందువులు ఈ పండుగను జరుపుకొంటారు.
- గుజరాత్, రాజస్థాన్ వంటి ప్రాంతాల్లో ఇది విక్రమ సంవత్సరపు నూతన సంవత్సర దినోత్సవం రోజున జరుపుకొంటారు.
- దీన్ని బలి పద్వ(మహారాష్ట్ర), బలిపాడ్యమి(ఆంధ్రప్రదేశ్, కర్ణాటక), బర్లజ్(హిమాచల్ ప్రదేశ్), రాజా బలి(జమ్మూ), బేస్తు వరస్ లేదా వర్ష ప్రతిపాద (గుజరాత్ నూతన సంవత్సరం) అని పిలుస్తారు.
- హిందూ పురాణాల ప్రకారం, బలి దయ గల రాజు, అతను అసురుడైనప్పటికీ, అతని దాతృత్వానికి, భక్తికి పేరుగాంచాడు.



- ఈ పండుగ సమయంలో ప్రజలు బలి భక్తిని పరీక్షించడానికి వచ్చిన వామన అవతారం (ఐదో అవతారం) వలె కనిపించిన విష్ణువుకు నివాళులర్పిస్తారు.

## ఎన్ఎస్ఈ ఇండియా యాప్ ప్రారంభం

- నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (NSE) అధికారిక మొబైల్ యాప్ ఎన్ఎస్ఈ ఇండియా (NSEIndia) ప్రారంభించింది.
- దీంతో పాటు వెబ్‌సైట్‌ను సైతం విస్తరిస్తుంది.
- పదకొండు ప్రాంతీయ భాషలు ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి.
- ఇకపై ఇన్వెస్టర్లు భారతీయ భాషల్లో ఎన్ఎస్ఈ వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయొచ్చు.
- దేశవ్యాప్తంగా ఇన్వెస్టర్ల కోసం సమగ్ర ఆర్థిక పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికే ఈ యాప్‌ను ఎన్ఎస్ఈ తీసుకువచ్చింది.
- దీంతో దేశవ్యాప్తంగా పెట్టుబడిదారులు దేశ క్యాపిటల్ మార్కెట్లతో అనుసంధానమవడాన్ని సులభతరం చేస్తుంది.




**యాప్‌లోని కీలక ఫీచర్స్**

- మార్కెట్‌కు సంబంధించి అన్ని వివరాలు సమగ్రంగా అందించనుంది.
- యాప్‌లో ఇండికేషన్స్, మార్కెట్ స్నాప్‌షాట్‌లు, మార్కెట్ ట్రెండ్స్, టర్నోవర్‌తో పాటు నిఫ్టీలో టాప్ గెయినర్స్, లూజర్స్ తదితర సమాచారం అందుబాటులో ఉంటుంది.

## భారత్, అల్జీరియాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందం

- జనరల్ అనిల్ చౌహాన్, అతని కౌంటర్ జనరల్ ఆఫ్ ఆర్మీ, అల్జీరియన్ పీపుల్స్ నేషనల్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ చానెగ్రిహాలు భారతదేశం, అల్జీరియాల మధ్య రక్షణ సహకారానికి సంబంధించి అవగాహన ఒప్పందం (ఎమ్ఓయు)పై సంతకాలు చేశారు.

**అవగాహన ఒప్పందంలోని కీలక అంశాలు**

1. ఈ ఎంవోయూ ఇరు దేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం పెరగడంతో పాటు పరస్పర అవగాహన ఏర్పడుతుంది, వ్యూహాత్మక ప్రయోజనాలు పెరుగుతాయి.
2. అల్జీరియాలో భారత్ తన డిఫెన్స్ వింగ్‌ను తిరిగి స్థాపించింది, దేశంలో అల్జీరియా డిఫెన్స్ వింగ్‌ను తిరిగి ప్రారంభించడానికి స్వాగతిస్తుంది.
3. భారతదేశం, అల్జీరియాలు పరస్పరంగా స్వయం నిర్ణయాధికారం, సార్వభౌమాధికారం పట్ల గౌరవం, బహుపాక్షిక రంగాల్లో పరస్పర మద్దతు పట్ల కట్టుబడి ఉంటాయి.
4. దక్షిణాసియా, ఉత్తర ఆఫ్రికాలో ప్రాంతీయ నాయకులుగా, రెండు దేశాలు భాగస్వామ్యానికి ప్రత్యేకమైన వ్యూహాత్మక ప్రయోజనాలను అందిపుచ్చుకోవడంతో పాటు మరింత సమతుల్యతను, బహుళ ధ్రువ ప్రపంచ క్రమానికి దోహదం చేసుకుంటాయి.
5. అలాగే ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాల సైనిక అధినేతల రక్షణ సామర్థ్యం పెంపు, మేకిన్ ఇండియా కార్యక్రమాలు, టెక్నాలజీ మార్పిడి వంటి అంశాలపై చర్చించారు.



మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్‌టీపీసీలో...

**ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 15
- పోస్టులు: ఎగ్జిక్యూటివ్
- విభాగాలు: కార్బన్ క్యాప్చర్ అండ్ యుటిలైజేషన్, హైడ్రోజన్, ఎనర్జీ స్టోరేజ్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 22
- వెబ్‌సైట్: www.ntpc.co.in

### ప్రాజెక్ట్ స్టాఫ్ పోస్టులు....

**ప్రభుత్వ సంస్థ సొసైటీ ఫర్ ఎలక్ట్రానిక్ ట్రాన్‌జాక్షన్ అండ్ సెక్యూరిటీ (ఎస్ఈటీఎస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 16
- పోస్టులు: ప్రాజెక్ట్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్, సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 22
- వెబ్‌సైట్: www.setsindia.in/careers

### బెల్‌లో....

**భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 78
- పోస్టులు: సీనియర్ ఫీల్డ్ ఆపరేషన్ ఇంజినీర్, ప్రాజెక్ట్ ఇంజినీర్, ట్రెయినీ ఇంజినీర్, ఫీల్డ్ ఆపరేషన్ ఇంజినీర్
- దరఖాస్తు, చివరితేదీ తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
- వెబ్‌సైట్: www.bel-india.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ ప్రత్యేకం : తెలంగాణ చరిత్ర సంస్కృతి, సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# భాష ఆధారంగా రాష్ట్రాల ఏర్పాటును తిరస్కరించిన కమిటీ?

గ్రూప్స్ ప్రత్యేకం
(తెలంగాణ చరిత్ర-సంస్కృతి)

**నవంబర్ 6 తరువాయి...**

**400. 1952 నాటి హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ఎంత వైశాల్యం కలిగి ఉండేది?**
1. 28% 2. 18%
3. 70% 4. 50%

**401. 1952 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతం నుంచి పాల్గొన్న పార్టీలు, అవి గెలిచిన స్థానాలను సరిగా జత చేయండి.**

| | |
|---|---|
| 1. కాంగ్రెస్ పార్టీ | ఎ. 11 స్థానాలు |
| 2. పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ | బి. 3 స్థానాలు |
| 3. సోషలిస్ట్ పార్టీ | సి. 46 స్థానాలు |
| 4. ఇతరులు | డి. 35 స్థానాలు |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**402. 1952 ఎన్నికల్లో రావి నారాయణ రెడ్డి దేశంలోనే అత్యధిక మెజారిటీ(3,09,162 ఓట్లు)తో ఎన్నికయ్యారు. ఆయన ఏ పార్టీ నుంచి పోటీ చేశారు?**
1. భారత కమ్యూనిస్టు పార్టీ
2. పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్)
3. కాంగ్రెస్ 4. సోషలిస్ట్

**403. హైదరాబాద్ రాష్ట్ర తొలి ప్రజా ప్రభుత్వానికి సంబంధించి కింది అంశాలను జత చేయండి.**

| | |
|---|---|
| 1. రాష్ట్ర అసెంబ్లీ మొదటి స్పీకర్ | ఎ. ఫూల్‌చంద్ గాంధీ |
| 2. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు | బి. జి.ఎస్. మెల్కోటే |
| 3. ఆర్థిక మంత్రి | సి. వి.డి. దేశ్‌ముఖ్ పాండే |
| 4. విద్య, ఆరోగ్య శాఖ | డి. కాశీనాథరావు వైద్య |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి 4. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**404. సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన(ఎ):** హైదరాబాద్ సంస్థానం విలీనానంతరం పాలించిన జె.ఎన్. చౌదరి, ఎమ్.కె. వెల్లోడీ స్థానికేతరులు కావడంతో 1948-52 మధ్య కాలంలో తెలంగాణకు స్థానికేతరుల వలసలు యథేచ్ఛగా జరిగాయి
**కారణం(ఆర్):** హైదరాబాద్ సంస్థానం విలీనానంతరం అన్ని స్థాయిల్లో ఉద్యోగాలకు కేరళ, తమిళనాడు వారిని తర్వాత మద్రాసులోని ఆంధ్రులను భారీ సంఖ్యలో తీసుకున్నారు
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**405. కింది అంశాలను జత చేయండి.**

| | |
|---|---|
| 1. బూర్గుల ప్రభుత్వం ఏర్పడింది | ఎ. 1952, మార్చి 6 |
| 2. తెలంగాణలో ముల్కీ ఉద్యమ ప్రారంభం | బి. 1952, ఆగస్టు 5 |
| 3. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమిషన్ ఏర్పాటు | సి. 1953, డిసెంబర్ 22 |
| 4. సిటీ కాలేజీ సంఘటన | డి. 1952, సెప్టెంబర్ 3, 4 |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి 4. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**406. సరైన వ్యాఖ్య/ వ్యాఖ్యలను గుర్తించండి.**
1. 1952, జూన్ 26న వరంగల్ విద్యార్థుల నాయకత్వంలో 'గైర్ ముల్కీ ఉద్యమం' ప్రారంభమయ్యింది. ఐదు రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగింది
2. గైర్ ముల్కీ ఉద్యమంలో 'మద్రాసీ గో బ్యాక్, ఇడ్లీ, సాంబార్ గో బ్యాక్' నినాదం ప్రధానంగా వినిపించింది
3. 1952, జూలై 31న విద్యార్థులంతా కలిసి ఒక తీర్మాన పత్రాన్ని ఆమోదించి ఆందోళన విరమించారు
1. 1 2. 2, 3
3. 2 4. 1, 2, 3

**407. నాన్ ముల్కీలకు వ్యతిరేకంగా 1952 'హైదరాబాద్ హిత రక్షణ సమితి'ని స్థాపించింది?**
1. కొండాలక్ష్మణ్ బాపూజీ
2. జి.రామాచారి
3. వి.డి దేశ్‌పాండే
4. హయగ్రీవాచారి

**408. ముల్కీ నిబంధనల పరిశీలన కోసం బూర్గుల ప్రభుత్వం ఏ రోజున మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది?**
1. 1952, జూలై 28
2. 1952, సెప్టెంబర్ 4
3. 1952, సెప్టెంబర్ 7
4. 1952, ఆగస్టు 26

**409. సిటీ కాలేజీ కాల్పుల సంఘటనకు నిరసనగా ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు కారుకు ఆందోళన కారులు నిప్పు పెట్టడం వెనుక సంఘ విద్రోహ శక్తులు ఉన్నాయని వ్యాఖ్యానించింది ఎవరు?**
1. రామానంద తీర్థ
2. రావి నారాయణ రెడ్డి
3. వి.డి దేశ్‌పాండే 4. మెల్కోటే

**410. జగన్‌మోహన్ రెడ్డి కమిటీ సిటీ కాలేజీ కాల్పుల సంఘటనపై తన నివేదికలో ఏది తేల్చి చెప్పింది?**
1. పోలీసులు, రాజకీయ నాయకుల వైఫల్యమే ఈ సంఘటనకు ప్రధాన కారణం
2. విద్యార్థులు అనాలోచిత ఆవేశం
3. సంఘ విద్రోహ శక్తుల ప్రమేయం
4. ఏదీకాదు

**411. సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ) :** 1956, నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అంతకు ముందున్న ముల్కీ నిబంధన యథాతథంగా అమలు చేయడానికి పార్లమెంటు 1957, డిసెంబర్ 7న పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్టం-1957ను తీసుకువచ్చింది
**కారణం(ఆర్):** రాష్ట్రాల పునర్విభజన చట్టం, 1956, సెక్షన్ 119 ప్రకారం అంతకు ముందున్న ముల్కీ నిబంధనలు యథాతథంగా అమలు కావాలి
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనదే

**412. హైదరాబాద్ సంస్థానం విలీన సమయంలో (1948) భారత ప్రభుత్వంలో రక్షణ శాఖ మంత్రిగా ఎవరు ఉన్నారు?**
1. జవహర్‌లాల్ నెహ్రూ
2. లాల్ బహదూర్ శాస్త్రి
3. బల్‌దేవ్ సింగ్
4. వల్లభాయ్ పటేల్

**413. భాష ఆధారంగా రాష్ట్రాల ఏర్పాటును తిరస్కరించిన కమిటీ?**
1. జేవీపీ కమిటీ
2. వాంఛూ కమిటీ
3. ఎస్.కె. థార్ కమిషన్
4. ఏదీకాదు

**414. ముల్కీ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సరైన వ్యాఖ్య/వాఖ్యలను గుర్తించండి.**
1. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ రూల్స్ ప్రకారం నాన్ గెజిటెడ్ ఉద్యోగాల్లో, స్థానిక సంస్థలు, శాఖాధిపతుల ఆఫీసుల్లోని ఉద్యోగాల్లో స్థానికులకు రిజర్వేషన్లు కల్పించాలి. కాని అలా జరగలేదు
2. పై రూల్స్ ప్రకారం సచివాలయం, శాఖాధిపతులు ఆఫీసుల్లో ప్రతి మూడు ఉద్యోగ ఖాళీల్లో ప్రతి రెండో ఉద్యోగం స్థానికుడితో భర్తీ చేయాలి. మిగతా రెండు ఉద్యోగాలను ఓపెన్ కోటాలో భర్తీ చేయాలి. అదీ జరగలేదు
3. ఈ పోస్టుల్లో 1956 నుంచి 1968 వరకు ఆంధ్ర ప్రాంతం వారినే నియమిస్తూ వచ్చారని తెలంగాణ ప్రాంతీయ కమిటీ నియమించిన అడహక్ కమిటీ తన నివేదికలో పేర్కొంది
1. 1 2. 2 3. 1, 2 4. 1, 2, 3

**415. 'తెలంగాణ సరిహద్దు గాంధీ' అని ఎవరిని అభివర్ణిస్తారు?**
1. కొండా లక్ష్మణ్ బాపూజీ
2. సర్దార్ జమలాపురం కేశవరావు
3. సురవరం ప్రతాపరెడ్డి
4. పండిట్ నరేంద్రజీ

**416. కేంద్ర ప్రభుత్వం 1953, డిసెంబర్ 22న ఏర్పాటు చేసిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘానికి అధ్యక్షుడు ఎవరు?**
1. శ్రీకృష్ణ 2. థార్
3. ఫజల్ అలీ 4. పై ఎవరూ కాదు

**417. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలని చెప్పిన కమిషన్?**



1. వాంఛూ కమిటీ
2. ఫజల్ అలీ కమిషన్
3. థార్ 4. జేవీపీ కమిటీ

**418. హైదరాబాద్‌లోని గన్‌పార్క్ ఎవరి జ్ఞాపకార్థం నిర్మించారు?**
1. 1969 తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన విద్యార్థులు
2. 1857 తిరుగుబాటులో మరణించిన సిపాయులు
3. తెలంగాణా సాయుధ పోరాటంలో అసువులు బాసిన రైతులు
4. క్విట్ ఇండియాలో వీర మరణం పొందిన దేశభక్తులు

**419. ఫజల్ అలీ కమిషన్‌కు సంబంధించి సరికాని (తప్పు) వ్యాఖ్యను గుర్తించండి.**
1. ఒక భాష-ఒక రాష్ట్రం అనే డిమాండ్‌ను కమిషన్ తిరస్కరించింది
2. భాష ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు కమిషన్ సమ్మతించింది
3. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాష, సాంస్కృతిక పరమైన సజాతీయత ఉండాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది
1. 1 2. 2
3. 3 4. 1, 2

**420. 1948లో విశాలాంధ్ర సంస్థను ఎవరు స్థాపించారు?**
1. అయ్యదేవర కాళేశ్వరరావు
2. బెజవాడ గోపాలరెడ్డి
3. అల్లూరి సత్యనారాయణ
4. ఎవరూ కాదు

**421. విశాలాంధ్ర ప్రధాన నినాదం ఏమిటి?**
1. ముస్లిమేతరులతో కూడిన రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి
2. తెలుగు మాట్లాడేవారందరినీ కలిపి ఒకే రాష్ట్రంగా ఏర్పాటు చేయాలి
3. భాషలు వేరైనా భావ సారూప్యత కలిగిన వారందరితో రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి
4. ఆర్థిక వనరులు కలిగిన ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి

**422. హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ విశాలాంధ్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ఎంత మంది అనుకూలంగా ఓటు వేశారు?**
1. 90 2. 93 3. 103 4. 83

**423. కింది వ్యాఖ్యలను పరిశీలించి సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. 1956, ఫిబ్రవరి 20న తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన 8 మంది నాయకుల మధ్య ఒప్పందం కుదిరింది. దీన్నే 'పెద్ద మనుషుల ఒప్పందం' అంటారు
2. ఈ ఒప్పందంపై బూర్గుల రామకృష్ణారావు, కె.వి. రంగారెడ్డి, జె.వి నరసింగరావు, మర్రి చెన్నారెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, అల్లూరి సత్యనారాయణ, నీలం సంజీవరెడ్డి, గౌతు లచ్చన్న సంతకాలు చేశారు
3. పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం కీలకమైన ఐదు(హోం, ఆర్థిక, రెవెన్యూ, ప్రణాళిక-అభివృద్ధి, వాణిజ్యం-పరిశ్రమ) శాఖల్లో 3 (మూడు) శాఖలు తెలంగాణ ప్రాంతానికి చెందాలి.
1. 1 2. 2 3. 1, 2 4. 3

**424. ఎవరి పరిపాలన కాలంలో హైదరాబాద్‌లో అంతవరకు అధికార భాషగా కొనసాగిన ఉర్దూ బదులు తెలుగు, ఆంగ్ల భాషలు ప్రవేశపెట్టారు?**
1. బూర్గుల రామకృష్ణారావు
2. ఎమ్.కె. వెల్లోడి
3. కె.ఎమ్. మున్షి
4. జె.ఎన్.చౌదరి

**425. కింది వ్యాఖ్యల్లో సరికాని(తప్పు) వ్యాఖ్యను గుర్తించండి.**
1. 1956, జూన్, జూలై లో రాష్ట్ర పునర్విభజన కమిషన్ (ఫజల్ అలీ కమిషన్) హైదరాబాద్ పర్యటించినప్పుడు బూర్గుల రామకృష్ణారావు, రామానంద తీర్థలు ప్రత్యేక తెలంగాణకు, కె.వి. రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి విశాలాంధ్రకు మద్దతుగా విజ్ఞప్తులు సమర్పించారు
2. ఫజల్ అలీ కమిషన్‌ను నియమించాక, హైదరాబాద్‌లోని తెలంగాణా ప్రాంతపు జిల్లాలు, ఆంధ్ర రాష్ట్రం కలిపి 'విశాలాంధ్ర ' రాష్ట్ర ప్రతిపాదనకు మించి ప్రోత్సాహం లభించింది
3. రాష్ట్రాల పునర్విభజన బిల్లును రాష్ట్రపతి 1956, ఆగస్టు 31న ఆమోదించారు
1. 1 2. 2 3. 3 4. 2, 3

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 400. 4 | 401. 3 | 402. 2 | 403. 1 |
| 404. 1 | 405. 2 | 406. 4 | 407. 2 |
| 408. 3 | 409. 1 | 410. 1 | 411. 1 |
| 412. 3 | 413. 3 | 414. 4 | 415. 2 |
| 416. 3 | 417. 2 | 418. 1 | 419. 3 |
| 420. 1 | 421. 2 | 422. 3 | 423. 3 |
| 424. 4 | 425. 1 | | |

సత్యప్రకాశ్
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్